VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 128

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 15 అక్టోబర్ 2026




## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
## నిత్య అన్న సత్ర సమాజం

Regd. No. 500/2003



అన్నవరం - 533406, కాకినాడ జిల్లా
ఫోన్ : 08868 - 238097, సెల్ : 98484 82393
SBI: 11313336593, IFSC : SBIN0002690,
UNION Bank : 00291001104055O, IFSC : UBIN0800295




మా కొత్త నిర్మాణ ప్రాజెక్టుకు
మీ సహకారం అందించండి

**₹4,00,000 విరాళం**
ఫుల్ రూమ్ దాత

రూము బయట శిలాఫలకం మీద
పేరు వ్రాయబడును
ఒక సంవత్సరంలో 15 రోజులు
రూము వసతి కల్పించబడును

గమనిక : 1. రూముపై బోర్డు మీద ఫ్యామిలీ రెండు పేర్లు మాత్రమే వ్రాయబడును.
2. మెయింటెనెన్స్ చార్జీలు వసూలుచేయబడును.
3. కార్తీకమాసంలో 4 రోజులు మాత్రమే వసతి కల్పించబడును.



**₹2,50,000 విరాళం**
1/2 రూమ్ దాత

రూము బయట శిలాఫలకం మీద
పేరు వ్రాయబడును
ఒక సంవత్సరంలో 8 రోజులు
రూము వసతి కల్పించబడును

గమనిక : 1. రూముపై బోర్డు మీద ఫ్యామిలీ రెండు పేర్లు మాత్రమే వ్రాయబడును.
2. మెయింటెనెన్స్ చార్జీలు వసూలుచేయబడును.
3. కార్తీకమాసంలో 2 రోజులు మాత్రమే వసతి కల్పించబడును.



**బ్యాంక్ వివరాలు :**

SBI అన్నవరం
ఖాతా సంఖ్య : 11313336593
IFSC కోడ్ : SBIN0002690

Union Bank అన్నవరం
ఖాతా సంఖ్య : 00291001104055O
IFSC కోడ్ : UBIN0800295

**₹1,00,000 విరాళం**
బిల్డింగ్ డెవలప్మెంట్ డోనర్

ఒక సంవత్సరంలో 3 రోజులు
రూము వసతి కల్పించబడును
(మెయింటెనెన్స్ చార్జీలు వసూలు చేయబడును)



గమనిక : 1. కామన్ హాల్ పై డోనర్ పేరు మాత్రమే వ్రాయబడును.
2. కార్తీకమాసంలో 1 రోజు మాత్రమే వసతి కల్పించబడును.

ఆన్‌లైన్ బ్యాంక్ బదిలీల ద్వారా
విరాళాలకు స్వాగతం.



అన్నదానం మహాదానం
"అన్నదానం అత్యున్నత కార్యం."
ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు అవ్వండి మరియు
సేవ చేయడం ద్వారా కలిగే ఆనందాన్ని అనుభవించండి.

విరాళాలు మరియు వివరముల కొరకు
08868 238097/ 98484 82393
మెయిన్ రోడ్, అన్నవరం, 533406, కాకినాడ జిల్లా

అధ్యక్షులు : పేరూరి గాంధీ
కార్యదర్శి : డా॥ రేపాక రామ సత్యనారాయణ
కోశాధికారి : తల్లం సత్యారావు
మరియు పాలక వర్గం

ప్రతి విరాళం భక్తులకి అన్నదానం చేయడానికి మరియు యాత్రికులకు ఆశ్రయం కల్పించడానికి ఒక అడుగు ముందుకు
SVKP నిత్య అన్న సత్ర సమాజానికీ, మీరువిరాళం ఇచ్చి అభివృద్ధికి తోడ్పడండి

# భారతరాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘనస్వాగతం

● రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు..



**గన్నవరం,కలంకౌంటర్ :** బుధవారం సాయంత్రం 6:10 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో పలు కార్యక్రమాలలో పాల్గొను నిమిత్తం గన్నవరం చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ తో పాటు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు భారత రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి భద్రత బలగాల నడుమ ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

# జనసేన అధినేత 'పవన్ కల్యాణ్'తో ముగిసిన 'వంగవీటి రాధాకృష్ణ' భేటీ..!





**మంగళగిరి,కలంకౌంటర్ :** మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయిన వంగవీటి రాధాకృష్ణ. అన్ని విషయాలు తర్వాత చెబుతానని వంగవీటి రాధాకృష్ణ వెల్లడి.

# భోగాపురంలో వివాహ వేడుకకు హాజరైన వైయస్ జగన్



**భోగాపురం(విజయనగరం జిల్లా),కలంకౌంటర్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ విజయనగరం జిల్లా భోగాపురంలో పర్యటించారు. భోగాపురంలోని సన్ రే విలేజ్ రిసార్ట్‌లో జరిగిన వైఎస్సార్‌సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఉప్పాడ శివారెడ్డి వివాహ వేడుకకు వైయస్ జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు తనూజ--శివారెడ్డిలను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో ఆనందమయమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు

# కోదండరామస్వామి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రులు



**కావలి,కలంకౌంటర్ :** స్థానిక సంకులవారి తోటలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో 3వ వార్షిక శ్రీ కనకదు ర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తుల సహకారంతో వైభవంగాజరుగుతున్నాయి. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. మంగళవారం ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ గాయత్రి దేవి దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్లను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము













**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం సందర్శించి, శ్రీ మహా చండీదేవి అలంకృత కనకదుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతిగా విజయవాడకు విచ్చేసిన ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతి భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు సైతం అభివాదం చేస్తూ ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ అర్చక స్వాములు, వేద పండితులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంతరాలయంలోకి వెళ్లి శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాష్ట్రపతి సుమారు 8 నిమిషాల పాటు అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీస్సులు, ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఈవో వీకే శీనానాయక్ అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించగా, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శేష వస్త్రాలను రాష్ట్రపతికి అందజేశారు.

# వైసీపీకి ఓటమి భయం... అందుకే ఆరాటం: మంత్రి నారాయణ ఫైర్

● చట్టప్రకారమే ఎన్నికల ప్రక్రియ: మంత్రి నారాయణ ● రోస్టర్ ప్రకారమే రిజర్వేషన్లు..మంత్రి నారాయణ

● టీవీ లైవ్‌ల కోసమే వైసీపీ ఆరాటం: మంత్రి నారాయణ ● మంచి చేసేవారికే ఓటేయండి: మంత్రి నారాయణ



**పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కలంకౌంటర్ :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న అర్థం పర్థం లేని ఆరోపణలపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్రస్థాయి-ంలో మండిపడ్డారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి చట్టప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని కలెక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బీసీ కోటాలో పోటీ చేయాలనుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు మార్చలేదని, రోస్టర్ ప్రకారమే మేయర్ స్థానం ఓసీ జనరల్‌గా ఖరారైందని తెలిపారు. తన నియోజకవర్గంలోనూ పలు డివిజన్ల రిజర్వేషన్లు మారినా తాము జోక్యం చేసుకోలేదని, ఓటమి భయంతోనే వైసీపీ ఉనికి కోసం ఆరాటపడుతోందని ధ్వజమెత్తిన మంత్రి, కేవలం టీవీలలో లైవ్‌లు మరియు పేపర్లలో ఉండాలనే ఉద్దేశంతోనే ఆ పార్టీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో, పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిష్పక్షపాతంగా జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మంచి చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీ ముద్దసానమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి





**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లా వై. జంక్షన్ సమీపంలోని వెలిగొండ ప్రాజెక్టు వద్ద స్వయంభువుగా వెలసిన శ్రీ ముద్దసానమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో మార్కాపురం ఎమ్మెల్యే ఎం.అశోక్ రెడ్డి,గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి లు పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి, హోమగుండంలో నవధాన్యాలు సమర్పించారు . అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని, రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించారు. దేవస్థాన ప్రాంగణంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మొక్క నాటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని తెలిపారు. , అర్చనలు, ఎమ్మెల్యే గారిని వేద మంత్రాలతో, అమ్మవారి ప్రతిమ ఇచ్చి శాలువ, పూలమలతో ఘనంగా సన్మానించారు

# స్థానిక ఎన్నికల్లో 100 శాతం గెలుపు మాదే - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

● పనితీరు చూసి, ఓట్లు వేయాలని ఎమ్మెల్యే ఇంటూరి విజ్ఞప్తి

● 120 మందికి 51 లక్షల 87 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.





**కందుకూరు,కలంకౌంటర్ :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు స్థానిక ఎన్నికల జిల్లా పరిశీలకులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరులోని టిడిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చేతుల మీదుగా 120 మందికి 51 లక్షల 87 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ. చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ..త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తల అభిప్రాయం మేరకే అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. సర్వేలు, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా అభ్యర్థులను నిర్ణయిస్తాం. వందకు వంద శాతం స్థానాలు దక్కించుకుంటాం. కందుకూరు నియోజకవర్గంలో 5 ఎంపీపీ, 5 జడ్పిటిసి, 59 ఎంపీటీసీ, 92 పంచాయతీ స్థానాల్లో జెండా ఎగరవేయటం ఖాయం అని అన్నారు. కందుకూరు మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిని మూడు నాలుగు రోజుల్లో హైకమాండ్ నిర్ణయిస్తుంది. ఎవరికి సీటు వచ్చినా సరే, మిగిలిన వారు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి. అవకాశం రానివారు నిరాశ చెందవద్దు. అలాంటివారికి పార్టీ పదవుల్లో సముచిత స్థానం ఉంటుంది. మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకోవడానికి, హైకోర్టులో వైసీపీ నేతలు కేసులు వేశారు. ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యే అయినప్పటి నుంచి, పట్టుదలతో పోరాడి అడ్డంకులను తొలగించారు. 15 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. చైర్మన్, 40 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకుంటామని ధీమాగా చెబుతున్నాను. వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. నిధులను దారి మళ్ళించారు. ఫలితంగా అభివృద్ధి ఆగిపోయింది. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాలన్నా, గ్రామ స్వరాజ్యం రావాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని రాంగోపాల్ రెడ్డి అన్నారు.

**ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ.....** జగన్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు కళ తప్పాయి. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరుతో మళ్లీ మాయ మాటలు చెప్పటానికి వైసీపీ నేతలు రాబోతున్నారు. వారి మాటలు విని మ-రోసారి మోసపోకండి. ఈరెండేళ్లలో చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలోని ప్రభుత్వం, ఎన్ని మంచి పనులు చేసిందో ఒక్కసారి గమనించండి. జగన్ ప్రభుత్వం విధ్వంసాన్ని జ్ఞాపకం చేసుకోండి. మీరే బేరీజు వేసుకుని, మా అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపిస్తారని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి పథకాలను తెలియజేయండి. బంధువులు, స్నేహితులకు కూడా వివరించి ఓట్లు వేయించాలని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ... అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాలు



కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహా చండీగ దర్శనమిచ్చిన పార్వతి దేవి

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం నగరేశ్వర స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పార్వతీదేవి, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు కుంకుమార్చనలు జరిగాయి. ఉదయం నిర్వహించిన లక్ష్మీ కుబేర అర్చనలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. రాత్రి సామ కుమారి ఆధ్వర్యంలో ఎస్ శిరీష ఆలపించిన మధుర భక్తి గీతాలు శ్రోతలను రంజింప చేశాయి. శ్రీ పార్వతి దేవిని శ్రీ మహా చండీ దేవిగా, కన్యకా పరమేశ్వరి దేవిని గజలక్ష్మి దేవిగా అలంకరించారు. ఆలయ పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, సామా వెంకటలక్ష్మి కాంతారావు, ఉడత్తు శ్రీనివాసరావు, బైసాని హయగ్రీవ రావు అన్ని ఏర్పాట్లు చేశారు.



గజలక్ష్మిగా దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి అమ్మవారు



# దసరా ఉత్సవాల్లో ఏఐతో భక్తుల భద్రతకు పెద్దపీట

● కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నాం: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా







**విజయవాడ,కలంకౌంటర్ :** ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణకు పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. "పోలీసు శాఖలో కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని ఈ ఏడాది దసరా ఉత్సవాల్లో ఎక్కువగా వినియోగిస్తున్నాం" అని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మీడియా పాయింట్ లో మాట్లాడారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో సంప్రదాయ పోలీసు బందోబస్తుతోపాటు సాంకేతిక నిఘా వ్యవస్థలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏఐ ఆధారిత రద్దీ విశ్లేషణ ద్వారా భక్తుల రాకపోకలను అంచనా వేయడం, రద్దీ పెరిగే ప్రాంతాలను గుర్తించడం, అవసరమైన చోట్ల సిబ్బందిని అప్రమత్తం చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టారు.

**డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా..** కొండపై, ఘాట్‌రోడ్డు, క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నారు. డ్రోన్ల నుంచి అందే దృశ్యాలను కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థతో అను-సంధానించి పరిస్థితులను సమీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రద్దీ పెరిగినప్పుడు సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించేందుకు ఈ వ్యవస్థలు తోడ్పడనున్నాయి.

**వాహనాల నియంత్రణకు ఆధునిక సాంకేతికత..** దేవస్థానం పరిసరాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలు, బూమ్ బ్యారియర్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. అనుమతి ఉన్న వాహనాల ప్రవేశాన్ని నియంత్రించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించి, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యం.

**కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా సమన్వయం..** పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా వివిధ ప్రాంతాల పరిస్థితులను సమన్వయంతో పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన వంటి అంశాల్లో సాంకేతిక సమాచారాన్ని ఉపయోగించుకుంటున్నారు. అవసరమైన సందర్భాల్లో పోలీసు సిబ్బంది క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకునేలా సమన్వయం చేస్తున్నారన్నారు. భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని, క్యూలైన్లలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని, అనుమతి లేని మార్గాల్లోకి వెళ్లరాదని అధికారులు సూచిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు, ఇతరుల సహాయం అవసరమైన భక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే సమీప పోలీసు సిబ్బందికి తెలియజేయాలని కోరుతున్నారు. దసరా ఉత్సవాల్లో ఏఐతోపాటు మానవ పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పోలీసు బందోబస్తు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయం కీలకమని అధికారులు భావిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన అమ్మవారి దర్శనం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని డీజీపీ తెలిపారు. దేవస్థానం ఇ.ఒ శీనా నాయక్, నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు డీజీపీ వెంట ఉన్నారు.





ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ మహా చండీ అలంకృత అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో భక్తుల సేవలో నిమగ్నమయ్యారు. కొండ దిగువన గల మోడల్ ఇరిగేషన్ గెస్ట్ హౌజ్ లోని సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఈవో వీకే శీనా నాయక్ తదితరులు పరిస్తితులను సమీక్షించారు.

–ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :





## దసరా ప్రత్యేక పూజలు

నవరాత్రి ఉత్సవాలలో ఇంద్రకీలాద్రి పై ప్రత్యేక పూజలకు ఎంతో విశిష్టత ఉంది. ఉదయం నుండి దేవీ ఖడ్గమాలార్చన, చండీ హోమం కుంకుమార్చన, శ్రీ చక్ర నవావరణార్చన పూజలు వైభవంగా జరిగాయి.













దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై బుధవారం శ్రీ మహా చండీదేవి అలంకృత అమ్మవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు మురళీ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, రాజా రవీంద్ర తదితరులు

–ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :

## దుర్గమ్మ అన్న ప్రసాదం, భక్తుల సేవలో దేవస్థానం !



**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ కనకదుర్గ అన్న ప్రసాదసదనంలో అమ్మవారి అన్న ప్రసాద వితరణను సాయంత్రం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ సందర్శించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. భక్తుల సంతృప్తి స్థాయి తెలుసుకున్నారు. – వికలాంగులకు, వృద్ధులకు, చంటి బిడ్డల తల్లులకు దేవస్థానం పలు సేవలు అందిస్తుంది.వీల్ చైర్ ద్వారా దర్శనంకు తీసుకెళ్లడం,బ్యాటరీ వాహనాల ద్వారా కొన్ని ప్రాంతాల్లో డ్రాప్ చేయడం, వ్యాన్లు, బస్సులు ద్వారా కొండదిగువున ఉచిత ప్రయాణం దేవస్థానం ఏర్పాటు చేసింది.

## శ్రీ స్కందమాతగా దర్శనమిచ్చిన బగళాముఖి అమ్మవారు





**చందోలు, కలంకౌంటర్ :** గ్రామంలో వేంచేసియ-ున్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో వైభవముగా జరుగుతున్న శ్రీ శరత్కాల షోడశ యజ్ఞకార్యక్రమాలలో నాల్గవ రోజు శ్రీ స్కందమాత గా శ్రీ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు ప్రధాన ఉభయ దాతలుగా శ్రీ సుఖవాసి సుబ్బారావు వీరు ఈరోజు కార్యక్రమాలలో ప్రధాన భూమిక వహించారని వచ్చిన భక్తకోటికి అన్నదానము, రాత్రి ప్రసాదములు అల్పాహార వితరణ ఏర్పాట్లు చేశామని బోలాయిపాలెం చోడిపాలెం గ్రామాల నుండి మహిళా సంఘాలవారు భక్తులకు కావాల్సిన అన్నదానం,ప్రసాదం, మంచినీరు దర్శనం వంటి ఏర్పాట్లు చూసారని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఈవో ఈ నరసింహమూర్తి తెలియ పరిచారు

## ఆర్మీ జవాన్ ఎజె.కశీరావు కు అంతిమ వీడ్కోలు....



**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు మండలంలోని గడికోట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జెర్రీ పోతుల కాశి రావు పార్థివదేహం బుధవారం స్వగ్రామానికి చేరుకుంది. గిద్దలూరు మండలంలోని సైనికులు మరియు మాజీ సైనికులు అక్కడికి చేరుకొని ఆర్మీ జవాన్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్మీ జవాన్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాష, సుఖేందర్ సై, వెంకటేశ్వర్లు, గిద్దలూరు మాజీ సైనికుల సంఘం ఇంచార్జి వీ సతీష్, మాజీ సైనికులు పాల్గొనారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు



## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం,కలంకౌంటర్ :** మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే అమలులోకి వచ్చిందన్నారు. కావున, ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ లిఎ.ఆర్. దామోదర్ కోరారు. జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ మాట్లాడుతూ – ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువులను పంపిణీ చేయడం చట్టవిరుద్ధమని, అటువంటి చర్యలకు ఎవరూ పాల్పడరాదన్నారు. ఓటు వేయాలని లేదా వేయవద్దని ఓటర్లపై ఒత్తిడి చేయడం, బెదిరించడం, భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష తదితర అంశాల ఆధారంగా ప్రజలను రెచ్చగొట్టేలా ప్రచారం చేయడం, విద్వేషాలను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం చేయరాదన్నారు. ఇతర అభ్యర్థులపై నిర్ధారణ లేని ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయకుండా ఎన్నికల ప్రచారంలో సంయమనం పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్లు వినియోగించడం, గోడలపై రాతలు రాయడం, అనధికారికంగా పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదన్నారు. ఇతర అభ్యర్థుల ప్రచార సామగ్రిని చించివేయడం లేదా ధ్వంసం చేయడం చేయకూడదన్నారు. సోషల్ మీడియాలో కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తప్పుడు వార్తలు, మార్ఫింగ్ ఫొటోలు/వీడియోలు, అభ్యంతరకరమైన లేదా రెచ్చగొట్టే పోస్టులను ప్రచారం చేయరాదని ఎస్పీ గారు సూచించారు. అనధికారంగా పెద్ద మొత్తంలో డబ్బులను తన వెంట తీసుకొని వెళ్ళవద్దని, ఆన్లైన్ లావాదేవీలు మాత్రమే చేయడం శ్రేయస్కరమని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. ఎన్నికల సమయంలో అనుమానాస్పదంగా నగదు, మద్యం లేదా ఇతర వస్తువుల పంపిణీ జరుగుతున్నట్లు తెలిసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరుగుతున్నా వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఎన్నికల నియమాలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్‌లి స్పష్టం చేశారు.

## కందుకూరు రూరల్ ఎస్సైగా కె. మరిడి నాయుడు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు రూరల్ ఎస్సైగా కె. మరిడి నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గారితో పాటు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని కూడా కలిసి మొక్కను అందించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రక్రియ మొదలు కాబోతున్న నేపథ్యంలో... కందుకూరు మండలంలో శాంతి భద్రతల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఎస్సైకి సూచించారు.

## గిద్దలూరు తహశీల్దార్ గా టి.ఫణీంద్రుడు.



**గిద్దలూరు, కలంకౌంటర్ :**గిద్దలూరు మండల తహసిల్దార్ గా టి. ఫణీంద్రుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విఆర్వోలు సర్వేయర్లు వీఆర్ఏలు తహశిల్దార్ కు స్వాగతం పలికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ,విఆర్వో లో సంఘం రాష్ట్ర కోశాధికారి వై.పి.రంగయ్య, జిల్లా విఆర్వో ల సంఘం నాయకులు అరిగెల వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోండి - క్యాప్కో వైస్ చైర్మన్ కర్లపాటి



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లతో పాటు మొబైల్ వాహనాల ద్వారా సన్న బియ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) వైస్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరకు అందిస్తున్న ఫైన్ రైస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బుదవారం రైతు బజార్లోని అమ్మకాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వినియోగదారులకు ఊరట కలిగిస్తుందని తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, సివిల్ సప్లైస్ కమిషనర్ కె. కన్నబాబు కి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

# సేవకుడికి శుభాకాంక్షలు వెల్లువ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ జన్మదినోత్సవం పురస్కరించుకొని న్యాయవాదులు, మిత్ర బృందం, పలు సంస్థలు ప్రతినిధులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు కార్యాలయానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.






# వైభవం గా దసరా నవరాత్రులు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక గాంధీ బొమ్మ శివాలయంలో శ్రీ మహిషాసుర మర్దనీ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం లో దసరా నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. గణపతి పూజ, రుద్రాభిషేకాలు,లలితా సహస్ర నామ పారాయణ, కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పాలకవర్గం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మూడవరోజు అమ్మవారికి ఉదయాస్తమాన సేవలను అందించిన ఉభయ దాతలకు ఆలయ అర్చక బృందం వేద ఆశీర్వచనం అందించారు






## స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీసైనికులు పోటీ చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి....

### గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ సీట్ పసుపులేటికి ఇవ్వాలని మద్దతు.....

**గిద్దలూరు,కలంకౌంటర్ :** ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాజీ సైనిక ఉద్యోగులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని గిద్దలూరు మాజీ సైనిక ఉద్యోగుల సంఘం కోరింది. గిద్దలూరు పట్టణంలోని ఇండియన్ టింబర్ డిపోలో మాజీ సైనికు ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు సమావేశం అయ్యారు. దేశం కోసం సైనిక ఉద్యోగులుగా సేవలు చేసిన తమకు సమాజంలో పౌరులకు నేరుగా సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. క్రమశిక్షణ దేశభక్తి సేవ భావం కలిగిన తమకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 30 వేల సైనికు ఉద్యోగుల కుటుంబాలు మరియు వారి బంధువులు, స్నేహితులు అత్యధిక సంఖ్యలో కలిగి ఉన్నారని టికెట్లు కేటాయింపులు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. గిద్దలూరు మున్సిపల్ ఎన్నికలలో యువకుడు ఉత్సాహవంతుడు సేవా భావం కలిగిన వ్యక్తి పసుపులేటి శ్రీనివాసులు చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని, శ్రీనివాసులును గెలిపించే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కెప్టెన్ జి సి అంకన్న, శ్రీనివాసులు



ఎం. కోటిరెడ్డి రామకృష్ణ కేపీ వెంకటేశ్వర్లు గోపిశెట్టి వెంకటేశ్వర్లు పలువురు సైనిక ఉద్యోగులు పాల్గొన్నారు

# గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ సీటుకు పెరుగుతున్న పోటీ..

- బరిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట శ్రీనివాసులు.....
- బలిజ సంఘం నుండి టికెట్ ఆశిస్తున్న కమతం శ్రీను, పసుపులేటి శ్రీనివాసులు ...





పసుపులేటి శ్రీనివాసులు, మాజీ సైనికోద్యోగి



కమతం శ్రీనివాసులు

**(ఎస్.వి.కృష్ణారావు, కలం కౌంటర్ పొలిటికల్ డెస్క్)**

గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ సీట్ కోసం పోటీ పెరిగింది. తాజాగా గిద్దలూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా శ్రీనివాసులు టిడిపి నుండి చైర్మన్ అభ్యర్థిగా టికెట్ కేటాయిస్తే బరిలో నిలిచేందుకు సిద్ధమని తెలిపారు. ఈ మేరకు ఆయన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన గిద్దలూరు నియోజకవర్గం కేంద్రంలో గతంలో గిద్దలూరు సర్పంచ్ గా శివపురం సురేంద్ర కుమార్, శాసనసభ్యుడుగా రెండు పర్యాయాలు అన్నా రాంబాబు గెలుపొందిన సంగతి విదితమే. గిద్దలూరు పట్టణంలో ఆర్యవైశ్యులు మిగతా సామాజిక వర్గాల తోటి సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయన్నారు . గిద్దలూరు నియోజకవర్గంలో పలువురు సర్పంచులు, ఏఎంసి చైర్మన్, డైరెక్టర్ లుగా, ఎంపిటిసిలుగా పనిచేశారన్నారు. రాజకీయంగా ఆర్యవైశ్యులను అన్ని కులాలు, మతాలు వారు ఆదరించారన్నారు. అదే విధంగా తనను ఆదరించి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకుల ద్వారా టిడిపి అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబును మంత్రి నారా లోకేష్ ను కలిసి టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది... బలిజ సామాజిక వర్గం నుండి చైర్మన్ టికెట్ ఆశిస్తున్న కమతం శ్రీను, పసుపులేటి శ్రీనివాసులు.... గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి అవకాశం ఇవ్వాలని బలిజ సామాజిక వర్గం నుండి పసుపులేటి శ్రీనివాసులు కమతం శ్రీనివాసులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కోరినట్లు తెలిసింది. కమతం శ్రీనివాసులకు ఎమ్మెల్యే చిన్ననాటి నుండి స్నేహితుడు మరియు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రాజకీయ జీవితం ప్రారంభించినప్పటి నుండి ఆయన వెంటే ఉంటూ వ్యాపారం సామాజిక రాజకీయాలలో తోడుగా ఉన్నారు. టికెట్ ఇస్తే చైర్మన్ అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బలిజ సామాజిక వర్గానికి చెందిన మాజీ సైనికు ఉద్యోగి యువకుడు పసుపులేటి శ్రీనివాసులు గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తన పేరు పరిశీలించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కోరినట్లు తెలిసింది మాజీ సైనికు ఉద్యోగులు మద్దతు దారులతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సైనికు ఉద్యోగిగా సేవలు చేసిన తాను అనాధలకు అన్నార్తులకు సేవలందించానని, టిడిపి నుండి చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు....


హోటల్ విస్టారా గ్రాండ్
Hotel Vistaara Grand
విలాసవంతమైన సౌకర్యం. సరసమైన బడ్జెట్. పరిపూర్ణమైన వసతి.
- ప్రీమియం గదులు
- సౌకర్యవంతమైన వసతి
- విశాలమైన ఫంక్షన్ హాల్






- కుటుంబాలు
- వ్యాపార ప్రయాణికులు
- వేడుకలు & కార్యక్రమాలకు అనువైన ప్రదేశం

మహీంద్రా షోరూమ్ ఎదురుగా, విజయవాడ రోడ్,
ఆటోనగర్, గుంటూరు.
సెల్ : 99488 20589 | 99488 20489
మీ సౌకర్యమే మా ప్రాధాన్యత.
ఈరోజే మీ వసతిని బుక్ చేసుకోండి!


OWNER, PUBLISHER AND EDITOR BY : CH.VASAVIDEVI, PRINTED AT : SANAM VENKATA RAJASEKAR ARUNODAYA NOTE BOOK MANUFACTURERS PVT LMT, 33-5-9, 3RD FLOOR, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA, KRISHNA , AP - 520002. PRGI NO. APTEL/2016/69464. CELL 9346935672.